కథానిక

బాటసారి

రచన. సదానంద్

మురళీమోహనుని సుందర విగ్రహం ఎదుట చేతులు జోడించి నిల్చున్నాడు రాముడు. కన్నీరు చెక్కిళ్లనుండి సంతతధారగా కారుతోంది. పొర్లి వచ్చేదుఃఖాన్ని ఆపుకోలేకపోతున్నాడు బరువెక్కిన హృదయంతో అరమూపుగన్నులతో ఆ పావనమూర్తికేసి దీనంగా చూశాడు. చేతిలో మురళిని పూని, మందస్మిత వదనుడై తనకేమీ పట్టలేదన్నట్లుగా నిశ్చలంగా నిల్చొని ఉన్నాడు గోపాల దేవుడు.

కన్న తల్లి చిన్ననాడే కరువయింది రాముడికి. కొంతకాలం అమ్మలెని లోటు తీరుస్తూ వచ్చిన అమ్మమ్మ ఈ మధ్యనే పరలోకం చేరింది బాబాయికి (నాన్న తమ్ముడు), పిన్నికి తనంటే ఎంతో ముచ్చట వాళ్ల గడప తొక్కితే పీకనొక్కుతాడు నాన్న.

అమ్మ పోయిన మరునటి సంవత్సరమే ఆ సానాన్ని మరో ఇల్లాలు ఆక్రమించుకుంది. తనను రాచిరంపాన పెడుతోంది. వేళకు తిండిగూడ కరువయింది.

ఈ మధ్య నాన్నకు త్రాగుడు అలవాటయింది మాటి మాటికి, అకారణంగా తనమీద చెయ్యి చేసుకుంటున్నాడు పిన్నిగూడ ఆయన పెట్టే బాధల్ని తట్టుకోలేక పోతోంది ఆ కోపాన్నంతా తన మీదచూపుతుంది.

పిన్ని వచ్చిన మూడు సంవత్సరాలకు చిట్టి తమ్ముడు కలిగాడు ఆ పాపడంటే రాముడికి ఎంతో ముచ్చట. ఆ పాపడు కేవ్‌మంటే గుండెలో గునపంనాటినట్లు గానే ఉంటుంది.

రాముడికి ఇప్పుడు 11, 12 సంవత్సరాల వయస్సుంటుంది. పవంచమంటే కొద్ది కొద్దిగా పలిసి వస్తోంది.

ఆ రోజు రాముడు బాబుని ఎత్తుకొని అడిస్తుంటే చెయ్యి జారి క్రింద కుడి బాబు కెవ్వు మన్నాడు. వెంటనే పిన్ని వచ్చి, బుగ్గలు పొడిచి ముఖం బాచేటట్లు చివాట్లు పెట్టింది. తూలుతూ, మైకంలో ఇంటికి వచ్చిన నాన్న, మెడ మీద అదిరి పోయే దెబ్బ కొట్టాడు. మెడ మీది నరాలు జివ్వుమన్నాయి భయం పుట్టి ఇంట్లో నుంచి పారిపోయాడు రాముడు

'దిక్కులేని వారికి దేవుడే దిక్కు బాబు' అని అప్పుడప్పుడు అమ్మమ్మ చెప్పుతూ ఉండే మాటలు జ్ఞాపకమొచ్చాయి. ఊరి బయట ఉన్న గోపాల దేవుని గుడికి పరుగెత్తాడు రాముడు ఆశ్రయం కోసం.

చీకటి పడుతోంది. ఆకలిమంట భరించలేకుండా ఉంది. ఆగుళ్లోతనను ఓదార్చే వారు ఎవరూ లేరు. రెండు చేతుల్లో కళ్లనులుపుకొని, మసక చీకట్లో ఆశ్రయించుకుంటూ, సరాసరి బాబాయి వాళ్లి ఇంటికి వెళ్లాడు.

బాబాయి వాళ్లది పూరి ఇల్లు ఇంటో కిరసిన్ దీపం మిణుకు మిణుకు మంటూ వెలుగుతోంది బాబాయి ఇంకా పొలం నుండి రాలేదు. పిన్ని పొయ్యి దగ్గర ఏమో చేస్తోంది.

పిన్ని దగ్గరకు వెళ్ళి నిల్చున్నాడు రాముడు. చీకట్లో ఉన్న రాముడ్ని గుర్తు పట్టలేక ఎవరూ' అంది ఆమె.

"నేను పిన్నీ, రాముడ్ని".

"ఎందుకు బాబూ ఇప్పుడు వచ్చావు? మీనాన్న, పిన్ని చూస్తే ఊరుకుంటారా!"

రాముడు ఏమీ మాట్లాడలేదు. దుఃఖం కట్టలు త్రెంచుకొని పొర్లి వచ్చింది. వెక్కి వెక్కి ఏడ్వడం ప్రారంభించాడు. రాదమ్మ హృదయం కరుణాభరితమయింది జాలితోనిండి పోయింది. దగ్గరగా వెళ్ళి తలనిమురుతూ, "ఎందుకు రామూ ఏడుస్తున్నావు? ఏమయింది" అని అడిగింది.

"ఆకలిస్తోంది పిన్నీ పిన్ని అన్నం పెటలేదు నాన్న కొట్టాడు ఇంటికి వెళ్ళితే మళ్ళీ కొట్టుతాడు నేను మా ఇంటికి వెళ్ళను పిన్నీ" అంటూ వాపోయాడు

వాడి అవస్థచూచిన రాదమ్మ కళ్లుచెమ్మ గిల్లాయి "ఏంచేద్దాం బాబూ లోపలికిపద పొయ్యి మీద అన్నం ఉడుకుతోంది వార్ని ఇప్పుడే తీసుకవస్తాను భోజనం చేద్దువుగాని" అంటూ భుజంమీద చెయ్యివేసి లోపలికి తీసుకవెళ్ళింది.

పిన్ని పడ్డించిన వేడివేడి అన్నం తిని అక్కడే పడుకున్నాడు రాముడు అతని చిన్ని బుర్రలో ఆలోచనలు చెలరేగినై

అంతా భోజనాలు ముగించి పడుక్కున్నారు అరుబయట తులుపులు గొళ్ళెం వేశారు తాళాలుచేసే అలవాటు సామాన్యంగా ఆ పల్లెటూర్లో ఎవరికి ఉండదు

అందరూ నిద్రాదేవి కౌగిలిలో విశ్రాంతి తీసుకుంటున్నారు రాముడికి నిద్రపట్టలేదు

చిన్నగా, పిల్లికూనలా లేచాడు చప్పుడు గాకుండా తలుపు గొళ్ళెము తెరిచాడు లోపలకి వెళ్ళి పిన్ని పుట్టింటినుండి తెచ్చుకుంది కాలంతో పాటు పాతపడింది అయిన రేకు పెట్టెతెరిచాడు అందులో రెండు మూడు దావుడు చీరలు ఉన్నాయి గవాక్షంలో నుంచి చల్లని చంద్రుని కిరణాలు లోపలికి పడుతున్నాయి ఆ వెలుతురులో పెట్టెలో ఉన్న వస్తువుల్ని తిరిగి క్రింద పడ వేశాడు ఏమాదొరకలేదు ఒక పేపాలో అర్థరూపాయి చిల్లర పైసలు మాత్రం ఉన్నాయి వాటిని జాగ్రత్తగా చల్లగా ఉన్నా, రాముడి హృదయం రగిలిపోతోంది. తొందర ఎక్కువ తను ఆత్రం ఆపని ఎందుకు చేసుకుని బ్రతక గూడదు అన్న ఆలోచన మనస్సులో మెదులుతూనే ఉన్నది. ఎవరన్నా ఏమయినా అంటే మనస్సులో మెచ్చుకుంటున్నాడు అవే మాటలను తలుచుకొనిబాధపడుతున్నాడు చివరకు ఒక నిరయానికి వచ్చాడు అడుక్కోవడం మానెయ్యాలని, కష్టపడి స్వతంత్రజీవితం గడపాలని

ఆరోజు సాయంకాలం ఏడుగంటలయింది. ఎనిమిదో నెంబరు డబుల్‌డెక్ బస్ ఆప్పుడే వచ్చి ఆగింది పన్నెండు సంవత్సరాల కుర్రాడొకడు బస్సుదగ్గర నిల్చొని ఉన్నాడు. జనంపత్తిడి ఎక్కువగా ఉంది ఒకరికంటె ఒకరు ముందు బస్సు ఎక్కాలని త్రోసుకుంటున్నారు అప్పటినుండి పరధ్యానంగా నిల్చున్న కుర్రాడిచెయ్యి ఒకలాల్చి పెద్దమనిషి వ్రక్కజేబులోకి పోయి సట్‌న బయటకువచ్చింది. పరుగు లంకించుకున్నాయి అతనికాళ్లు ఈ దృశ్యం కనిపెట్టిన రాము సహించలేకపోయారు. ఆ కుర్రాడివెంట పరుగెత్తాడు పట్టుకుందామని.

మరుక్షణంలో ఓ అజానుబాహు విగ్రహం రెండంగల్లో రాముని పట్టుకుంది. రాముడి జేబులో చెయ్యి పెట్టాడు వాడి మూలధనాన్ని ఫెళ్ళఫెళ్ళమంటున్న ఐదురూపాయల నోటును బయటకుతీశాడు ఆ పెద్దమనిషి గొంతు బిగించి సుకొనేలా రాముడిచొక్కానుపట్టుకొనాడు వీపు వాచేలా బాది, కాలితో ఒక్క తన్నుతన్నాడు ఓవరు బ్రిడ్జ్ గోడకు కొటుకుంది రాముడి తలకాయ చిల్లు పడి బొట బొట రక్తం కారసాగింది చుట్టూచేరినవారుఅమహాశయునిసాహసకార్యాన్ని హర్షించారు దొంగవెధవ అనీ ఇంకా నోటికి వచ్చినట్లల్లా తిట్టారు రామున్ని.

దిమ్మరపోయాడు. రాముడు దిక్కులేని వారికి దేవుడే దిక్కు బాబూ అని అమ్మమ్మ చెప్పేది. ఏడి ఆ దేవుడేడి? ఎక్కడ ఉన్నాడు? ఉంటే తనపాలిట ఎందుకు ఇంత నిర్దయుడుగా ఉన్నాడు? అని ఘోష పెట్టింది రాముడి మనస్సు కష్టపడి కూడబెట్టుకున్న మొత్తాన్ని, నిర్దాక్షిణ్యంగా బలవంతంగా లాక్కున్నాడు ఆ పెద్ద మనిషి.

"పిడే ఆ దొంగ వెధవ" అంటూ ప్రతివారు తనను వ్రేలెత్తి చూపుతున్నారు. తనకు తగిలిన తన్నులను గురించి ఎవరూ ఏమీ అనుకోరు. తలనుండి బొటబొట కారే రక్తాన్ని చూసి ఎవరూ జాలిపడరు. ప్రపంచంలో తనలాంటి దిక్కులేని అనాధులు ఎంతమంది ఇలా బాధపడుతున్నారో? వొంటిమీద కంటె హృదయంమీద పెద్దగాయం తగిలింది రాముడికి. చికిత్సలేని గాయం అది. తను ఎవరికి ఏమి అన్యాయం చేశాడని! చిన్నతనంలోనే భగవంతుడు అమ్మను దూరంచేశాడు. అమ్మ ఉంటే తనకన్ని బాధలు ఉండేవి కావు. అమ్మను తలుచుకొని బావురుమన్నాడు రాముడు.

తలకు తగిలిన గాయానికి నెత్తురు కారకుండా చెయ్యి అడ్డం పెట్టుకున్నాడు. చిన్నగా రైలుకట్టఎక్కాడు రెండు పట్టాలమధ్య నడుస్తున్నాడు ఇక తను ఈ ప్రపంచంలో బ్రతుకలేడు. ఈ ప్రపంచానికే దూరమయిపోవాలి. ఒక పొడుగాటి రైలుబండి వస్తుంది తన మీదుగా వెళ్లిపోతోంది ఈనాటితో తన బాధలు తీరిపోనే తనూ అమ్మదగ్గరకు పోతాడు ఇదై అతని ఆలోచనలు.

ఎంతసేపు నడిచాడో! వెచ్చటి శగ తగిలి ఆగిపోయాడు తల పైకి ఎత్తి చూశాడు పొగలు గక్కుతూ రైలు ఇంజను తన కెదురుగానిల్చొని ఉంది. ఏమిట్రా నీవు చేయబోయేపని అని గదమాయిస్తున్నట్లుండి నీలాంటి వాళ్లు ప్రపంచంలో ఎందరున్నారు, అందరూ చస్తున్నారా. వెళ్ళరా పిచ్చోడా అని హితోపదేశం చేస్తున్నట్టుంది.

ప్రక్కకు తప్పుకున్నాడు రాముడు వెనక డబ్బాదగ్గర జనం గుంపుగా ఉన్నారు. ఏడుపులు వినిపిస్తున్నాయి. అక్కడకు వెళ్లాడు రాముడు బండిలోనుంచి క్రిందపడి పది సంవత్సరాల కుర్రాడు చచ్చిపోయాడని తెలిసింది. ఆ కుర్రాడి తల్లిదండ్రులు మృత కళేబరంమీద పడి గుండెలు బాదుకొని ఏడుస్తున్నారు అది చూడలేక పోయాడు రాముడు ఎంతోబాధపడ్డాడు

తను చస్తే బాబాయి, పిన్ని ఎంత బాధ పడతారో! పిల్లలులేక తనను సొంతకొడుకుకంటె ఎక్కువగా చూసుకుంటున్న పిన్ని ఇలాగే విలపిస్తుందేమో.

ఈ విధమయిన ఆలోచనలు మనస్సులో మెదిలాక బ్రతుకుమీద ఆశ, చావంటె భయం గలిగాయి రాముడికి పంచనామా అయాక అశవాన్ని పెట్టెలోకి ఎక్కించారు పోలీసులు అందరూ బండిలోకి ఎక్కారు. గార్డ్ విజిల్ ఇచ్చి జండా ఊపాడు "కుయ్" మంటూ కదిలింది రైలుబండి

ఒకడబ్బాలో ఎక్కాడు రాముడు ఒకమూల కూర్చున్నాడు

బ్రతుకు బాటల్లో ప్రయాణం చేసే బాటసారి అతను. ఏ నాటికి చేరుకుంటాడో గమ్యస్థానం.

చిత్రభూమి

ఆర్.కె. స్టూడియోస్ హిందీ ఫిలిం

శ్రీధర్ దర్శకత్వం

తమిళ చిత్రాలకు దర్శకత్వం వహిస్తూ ప్రఖ్యాతి నార్జించిన శ్రీధర్‌ను ఒక హిందీ చిత్రానికి దర్శకత్వం వహించవలసినదని ఆర్ కె స్టూడియోస్ తరపున నిర్మాత-దర్శకుడు-నటుడు అయిన రాజకపూర్ కోరారు

వైజయంతిమాల రాజ్ కపూర్

రాజకపూర్ నిర్మించదలచిన కొత్త చిత్రం 'సంగమ్' లో వైజయంతిమాల కథానాయికి పాత్ర వహించనున్నది యీ జంటకలిసి నటించడం ఇదే ప్రథమం.

పారిస్‌లోని సినిమాటోగ్రాఫిలో ప్రముఖనిర్వాకుడైనశ్రీరెమిటెస్సోనూ ఇటీవల పూనా సందర్శించారు పూనాలో ఫిలిం ఇన్స్టిట్యూట్‌ను వీరు సందర్శించారు ప్రజలను సాంస్కృతికంగా, విద్యావంతులుగా చేయడంలో చిత్రాలు ప్రముఖపాత్ర నిర్వహించాలన్నారాయన

ప్రజాస్వామ్య దేశంలో చిత్రనిర్మాణం వ్యష్టిరంగంలో ఉండటం సహజమనీ, దీనికి వాణిజ్య విలువ ఉండక తప్పదనీ అన్నారు చిత్రనిర్మాణాన్ని జాతీయం చేయకూడదన్నారు ఫ్రాన్సులో మాదిరిగా, ప్రభుత్వం కళాత్మక చిత్రాలకు సహాయపడుతూ, అలాంటి నిర్మాతలకు ఋణాలివ్వాలన్నారు.

ప్రజల మనఃఫలకాలపైనా, వారి గుణగణాలపైనా చిత్రం కల్గించే ప్రభావంపై ఆధారపడి, ఆ చిత్రం యొక్క విలువను అంచనా వేయాలన్నారు

"నిర్మాతలకు కేవలం వాణిజ్య దృక్పథం మాత్రమే ఉండకూడదని ఫ్రాన్సులో మేము భావిస్తాము. అందుకే అక్కడ ఫిలిం పోతశాలలు, సంస్థలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్రింద నిర్వహించబడతాయి ఫిలిం నిర్మాతలు, దర్శకులు సాంఘిక సేవా కృషిని కొనసాగించాలని విశ్వసిస్తాము. అందుకే ఫిలిం నిర్మాతలలో నైతిక విలువలను పెంపొందించేదుంకే ఫిలిం పాఠశాలలు తోడ్పడాలి".

హల్లో, మిస్టర్ జమీందార్

సుదర్శన్ పిక్చర్స్‌వారి

'హల్లో మిస్టర్ జమీందార్' అనే చిత్రంలో జెమినీగణేశన్ సావిత్రి ప్రధాన భూమికలు నిర్వహిస్తున్నారు ఈ చిత్రాన్ని విజయా సూడియోస్‌లో నిర్మిస్తున్నారు. యం. అర్. రాధ, బాలాజి, రామారావు, గోపాలకృష్ణన్, ఈ చిత్రంలో నటిస్తున్నారు. కె. జె మహదేవన్ యీ చిత్రానికి దర్శకుడు

యానాయ్‌పాగన్

దేవర్ ఫిలిమ్స్‌వారి జంగిల్ తమిళ చిత్రాన్ని 'యానాయ్‌పాగన్' తెలుగులోకి డబ్బింగు చేస్తున్నారు.

భారతదేశంలోని విమాన కేంద్రాలను 4 వేల అడుగుల రంగుల చిత్రంగా జపాన్‌లో టెలివజన్‌లో ప్రదర్శిస్తారు. ఈ చిత్ర నిర్మాణానికై ముగ్గురు జపానీయులు విచ్చేశారు వారినాయకుడు శ్రీ అకిరాఇషే

లండన్ టోక్యో మార్గంలోని లండన్- బొంబాయి విభాగంలో ఇంతవరకు 15 వేల అడుగుల షూటింగు జరిగింది ఫ్రాన్సు బొంబాయి, జర్మనీ, స్విట్జర్లాండ్, ఇటలీ, ఈజిప్టు, ఇండియా మొదలైన దేశాలలో యాత్రిక కేంద్రాలను ఫొటోగ్రాఫులు తీశారు.

ఈ బృందం లండన్ నుంచి బొంబాయి చేరేందుకు 68 రోజులు పట్టింది. మార్గంలో అనేకచోట్ల వాధు అనేక దృశ్యాలను ఫోటోగ్రాఫులు తీశారు. సౌండు ఎఫెక్టులను టేప్ రికార్డు చేశారు

భారతదేశంలో ఒక వారంరోజులుండి వీరు తాయిలాండ్, హాంకాంగ్ మీదుగా టోక్యో వెళ్ళారు

మొదటో ఈ చిత్రాన్ని జపాను ప్రేక్షకులకు ప్రదర్శిస్తారు తరువాత దీని ఇంగ్లీషుప్రతిని ప్రపంచమంతటా ప్రదర్శిస్తారు

శ్రీ ఇషేవయస్సు 38 ఏండ్లు ఇతనుసిని ఫొటోగ్రాఫిలో అత్యంత నిపుణుడు అనేకవార్తా చిత్రాలు నిర్మించాడు. ఫొటోగ్రఫి రంగంలో 18 ఏండ్లనుంచి కృషి చేస్తున్నాడు.

* * *

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్‌వారి

భార్యా భర్తలు

ఈ మధ్య డబ్బింగు చిత్రాలతో వినుగెత్తి పోయిన తెలుగు ప్రేక్షకులకు పోయి నిచ్చే ఉత్తమ చిత్రం ప్రసాద్ ఆర్ పిక్చర్సువారి 'భార్యా భర్తలు'.

మాసిపుడు జన్మతః చెడ్డవాడు కాదు అనేక కారణాల వల్ల అతను చెడ్డవాడు కావచ్చు, ఒక సారి చెడ్డవాడయిన వ్యక్తిని జీవితాంతం వరకు చెడ్డవాడుగానే చూడవలసిన అవసరం లేదు

ఆనంద్ (నాగేశ్వరరావు) అనే ఒక పబ్లిక్ ప్రాసిక్యూటరు (గుమ్మడి) గారబ్బాయి మద్రాసు కాలేజిలో చదువుతుంటాడు అతనికి అతపిల్లలంటే అటవస్తువులనే అభిప్రాయం ఉన్నది జీవితంలో ఒక లక్ష్యం అనేది లేకుండా సరదాగా గడపటమే అతని ఉద్దేశం ఇలాంటి స్నేహితులే అతనికి తోడ్పడుతూను

ఇదేరకపు మనస్తత్వం గల హేమలత (గిరిజ) అనే అమ్మాయి ఇతనికి పరిచయమవుతుంది ఆనంద్ ధనపంతుల అబ్బాయి అని తెలుసుకొని అతనిని వివాహమాడ ప్రయత్నిస్తుంది. వివాహం అనేది మాత్రం పనికిరాదనీ, ఆడపిల్లలను ప్రేమించవచ్చని ఆనంద్ తత్వం ఆనంద్ తండ్రిద్వారా అతనిమీద ఒత్తిడితెచ్చేందుకు హేమలత తను ఆనంద్ కలిసి తీయించుకున్న ఫోటోను, అతని తండ్రికి పంపుతుంది ఈ ఫోటోను చూచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ఆనంద్‌పై ఆగ్రహం వస్తుంది! మద్రాసు వెళ్ళి ఆనంద్‌ను తీసుకొని రావాలనుకొని అక్కడికిపోయి హేమలతకు కొంత ధనమిచ్చి ఆమె పీడను విరగడ చేసుకొని, ఆనంద్‌ను ఇంటికి తీసుకెళ్ళి వ్యాపారంలో ప్రవేశ పెడతాడు.

అయితే అక్కడ కూడా ఆనంద్‌కు కాలక్షేపం కోసం ఒక అమ్మాయి లభిస్తుంది ఆమె ఒక పంతులమ్మ ఆమెపేరు శారద (కృష్ణకుమారి), ఆమె ఒక బీదస్కూలుగారి కూతురు. ఆమె వెంటపడతాడు ఆనంద్. కాని ఇతని వికారచేష్టలకు అసహ్యించుకొంటుంది శారద శారద చక్కగా పాఠాలు చెప్పే పంతులమ్మని పబ్లిక్ ప్రాసిక్యూటరుకు తెలిసి, ఆమెను తన కూతురుకు పాఠాలుచెప్పేందుకు నియోగించుతాడు. కాని ఆనంద్ పబ్లిక్ ప్రాసిక్యూటరుగారబ్బాయని శారదకు తెలియదు. తరువాత తెలిసికొని అతనిని తప్పించుకుని తిరుగుతూ ఉంటుంది.

ఆనంద్ శారదను తనను పెండ్లాడమంటాడు కాని శారద నిరాకరిస్తుంది. ఆత్మగౌరవం, ఆత్మాభిమానంకల ఏ స్త్రీ అతనిని పెండాడదంటుంది. ఆనంద్ ఆత్మాభిమానం దెబ్బతిని పౌరుషం పెరిగి పెండ్లాడితే ఆమెనే పెండ్లాడుతానంటాడు శారద గబగబ అక్కడ నుంచి వెళ్ళిపోతుంది. ఆమె ఆలస్యంగా ఇంటికి రావడం గమనించిన మారు తల్లి అనుమానిస్తుంది తోటి పంతులమ్మలు హేళనచేస్తూ, ఆమెను చులకనగా చూస్తారు.

శారద తండ్రి ఇదంతావిని బాధపడతాడు. అక్కడ ఆనంద్ తలిదండ్రులు అతనికి వివాహం చేయాలనుకుంటారు. పెండ్లాడితే శారదనే పెండ్లాడతానంటాడు పబ్లిక్ ప్రాసిక్యూటరు శారద తండ్రికి యీ వార్త పంపి సంబంధం కుదుర్చుతాడు. కాని శారదకు ఇష్టంలేకపోయినా కుటుంబ గౌరవంకోసం అంగీకరిస్తుంది

ఆడది అంటే కేవలం విలసవస్తువని భావించే ఆనంద్‌కు ఇలాంటి అప్రాచ్యుడ్ని వివాహమాడవలసి వచ్చిందే అని బాధపడుతున్న శారదకు పెండ్లవుతుంది.

కాని పాపం వారికి దాంపత్య సుఖం మాత్రం లేకపోయింది శారద తన భర్తకు దూరంగానే ఉంటుంది. డబ్బుతో తన హృదయాన్ని కొనలేదని ఆనంద్‌కు స్పష్టంగా చెబుతుంది ఆమె హృదయంలో తనకు చోటు లభించినప్పుడే ఆమెతో ఆనందం అనుభవిస్తానని ఆనంద్ కూడా తనహృదయాన్ని మార్చుకొంటాడు, అయితే తలిదండ్రులకు మాత్రం ఇదేమీ తెలియనివ్వరు

ఇదిలా ఉండగా హేమలత అంటే మొదటి నుంచీ వెర్రి వ్యామోహంలో ఉన్న అంజనేయులు అనే భీమా ఏజెంటు (పద్మనాభం), ఆమె కోరిన కోర్కెల కన్నిటికి ఒప్పుకొని పెండ్లాడుతాడు హేమలత ఇతనిని ఒక వెర్రివెంగళప్పగాచేసి తన స్వార్థంకోసం ఉపయోగించుకొంటుంది భార్యను సుఖపెట్టడమే జీవిత పరమావధిగా పెట్టుకొన్న అంజనేయులు ఆమె అడించినట్లల్లా ఆడుతాడు కాని హేమలతకు మాత్రం ఆనంద్ మీదనే దృష్టంతా ఉన్నది. చివరకు అంజనేయులుకు ప్రాణం పనిగి హేమలతను హత్య చేసి యీ నేరాన్ని ఆనంద్ మీదికి తోసేస్తాడు

కుమారుని ప్రవర్తన మొదటి నుంచీ తెలిసిన పబ్లిక్ ప్రాసిక్యూటరు తన కుమారుడే యీ హత్య చేశాడని విశ్వసిస్తాడు కోర్టులో కూడా అదే విధంగా వాదించి కుమారునికి ఉరిశిక్ష విధించమంటాడు

కాని వివాహమయిన నాటినుంచీ భర్తలో వస్తున్న పరివర్తన సుగమ నించుతున్న శారద మాత్రం ఆనంద్ హత్య చేశాడని విశ్వసించదు.

తనయావచ్చక్తినీ వినియోగించి అసలు హత్యకు మూలమైనవారిని పట్టియిచ్చి భర్తను విడిపిస్తుంది. ఇదీకథ

ఈ కథకు డాక్టర్ లక్ష్మీ తమిళంలో వ్రాసిన 'పెణ్‌మనం' అనే నవలమాతృక. తనవలకు మద్రాసు ప్రభుత్వం బహుమతికూడా లభించింది.

ఈ కథకు జీవం శారద, ఆనంద్. శారదగా కృష్ణకుమారి అత్యుత్తమంగా నటించింది ఆమె తనపాత్రలో లీనమైంది. ఇదివరకే ఉత్తమనటుడుగా కీర్తి నార్జించుకున్న నాగేశ్వరరావు సంగతి చెప్పనే అక్కరలేదు. ఈ చిత్రంలో వివిధరకాల మనః ప్రవృత్తులు గలవారున్నారు. ముసలి జంటలు, యువకజంటలు ఉన్నారు. వారంతా తమ తమ పాత్రలను సమర్థతతో నిర్వహించారు. మనజీవితంలో ఇలాంటి వ్యక్తులను తరచు చూస్తూనే ఉంటాము.

రామానందం పాత్రను రేలంగి, తాయారు పాత్రను సూర్యకాంతం, ధర్మారావుపాత్రను గుమ్మడి, శివకామయ్య పాత్రను రమణారెడ్డి నిర్వహించారు.

ప్రత్యగాత్మ స్వతంత్రంగా దర్శకత్వం నిర్వహించిన మొదటిచిత్రం ఇది ఇతను యువకుడైనా అనుభవజ్ఞుల శ్రేణిలోకి త్వరలోనే రాగలడని యీ చిత్రం నిరూపిస్తున్నది.

సంగీత దర్శకుడు రాజేశ్వరరావు యీ చిత్రానికి సంగీతం కూర్చారు. ఏమనిపాడెదవో యీవేళ', 'మధురం మధురం ఈ సమయం' అనే పాటలు ఎన్నిసార్లు విన్నా వినాలని అనిపించేట్లుగా ఉన్నాయి

సి నాగేశ్వరరావు ఛాయా గ్రహణం, హరనాథ్ శబ్ద గ్రహణం నిర్దుష్టంగా చక్కగా ఉన్నాయి

ఈ సంస్థ వారిదే "ఇల్లరికం!

జబక్

బసంత్ పిక్చర్స్‌వారి పూర్తి గేవా కలర్ చిత్రం 'జబక్' వినోదాత్మకంగా ఉంది ఇది అరబ్బీ జానపదవీరుని కథ దర్శకుడు హోమీ వాడియా జబక్‌గా మహిపాల్, అతని ప్రేయసి జైనబ్‌గా శ్యామ, దొంగల నాయకుని కూతురు సలీమాగా సాహిరా అనే నూతన నటి ఉత్తమంగా నటించారు.

శ్రీశ్రీ మాటలు పాటలు కూర్చారు డబ్బింగ్ చిత్రాలకు తగినట్టుగా వాయగల సమర్థులు శ్రీశ్రీ సంగీత విజయభాస్కర్ కూర్చారు. అందమైన అవుట్‌డోర్ దృశ్యాలున్నాయి. హాస్యాలు, లాస్యాలు దర్శనీయంగా ఉన్నాయి.

అభివృద్ధి క్షేత్రాలలో ఏలేశ్వరుల పర్యటన

అన్ని స్థాయిలలోనూ ఏర్పాటు చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు శ్రీ డే ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

ఒంగోలు, ఏప్రిల్ 1

గుర్తించిన పత్రికా ప్రతినిధులకు, అరు మాసాలకొకసారి, రాష్ట్రస్థాయిలోను, జిల్లా, బ్లాకు స్థాయిలలోను, అభివృద్ధి పథకాలు అమలుజరుగుతున్న ప్రాంతాలను పర్యటించే అవకాశం కల్పించే విషయం పరిశీలించగలమని కేంద్ర సమాజాభివృద్ధిశాఖామంత్రి శ్రీ ఎస్ కె డే స్థానిక పత్రికా విలేకరులు సమర్పించిన విజ్ఞాపన పత్రానికి సమాధానం చెపుతూ ప్రకటించారు.

రాష్ట్రంలో పంచాయతీ రాజ్యం పనిచేస్తున్న తీరుతెన్నులను పరిశీలించడానికి పర్యటిస్తున్న సమాజాభివృద్ధి శాఖామంత్రి మార్చి 28వ తేదీన ఒంగోలుకు విచ్చాయు ఆయన వెంట ప్లానింగ్ కమిషనర్ శ్రీ సి నరసింహం, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు ప్రభృతులున్నారు

మధిపాడు పంచాయతీ సమితి ఆవరణలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన పంచాయతీ రాజ్యం విఫలమైతే దాని బాధ్యత, పంచాయతీ సమితులలో పదవులు వహించే వ్యక్తులే వహించాలి కాని, పంచాయతీరాజ్య సిద్ధాంతం వహించదని స్పష్టం చేశారు. భారతదేశంలో ఉండి 550 సంస్థానాల విలీనీకరణం జరిగి ఇప్పుడు వాటి స్థానే 5200 ల పంచాయతీసమితులువెలకొన్నాయి

దేశంలోజరుగుతున్న ఈ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రయోగాన్ని సఫలం చేయవలసిన బాధ్యత సమితులతో పదవులు వహిస్తున్న వారితో బాటు ప్రజలుకూడా వహించాలి ధన దుర్వినియోగం చేసేవారిని ప్రజలుఏమాత్రంసహించరాదన్నారు

ఐదు ప్రశ్నలు

నెల్లూరు, ఏప్రిల్ 1

తోటపల్లి గూడూరు పంచాయితీ సమితి ఆవరణలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ కేంద్ర సమాజాభివృద్ధి మంత్రి శ్రీ ఎస్ కె. డే పంచాయితీ రాజ్యం సఫలమైందీ లేనిదీ తెలుసుకోడానికి ఐదు ప్రశ్నలు వేశారు. 1. సమితులు నిర్వహిస్తు అభివృద్ధి కార్యక్రమాలలో సమితి సభ్యులందరూ పాలొంటున్నారా లేక కేవలం అధ్యక్ష ఉపాధ్యక్షుల చిత్తాన్ని అనుసరించి ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయా? 2. బ్లాకు సిబ్బందిపైఖర్చు పెడుతున్న మొత్తాలకు సరియైన ఫలితం చేకూరుతున్నదా? 3. సమితి ప్రాంతంలో ఉన్న గ్రామాలన్నింటికీ లభ్యమైన వనరులను సమానంగా పంపకం చేయడం జరుగుతున్నదా? 4 ఇంత వరకు వృధా అయిపోతున్న గ్రామాలలోని మానవ శక్తిని సమాజాభివృద్ధి కార్యక్రమాలకు సక్రమంగా వినియోగించుకోవడం జరుగుతున్నదా లేదా? 5 సమాజంలో బలహీనులై అణగారి ఉన్న వర్గాలపట్ల ప్రత్యేక శ్రద్ధా సక్తులు చూపడం జరుగుతున్నదా?- ఈ ఐదు ప్రశ్నలకు ఔనని సమాధానం వచ్చినప్పుడే పంచాయితీ రాజ్యం సఫలమైనట్లు అన్నారు

భారత దేశంలో చక్కెర పరిశ్రమ

శ్రీ వాడపల్లి మురహరిరావు

భారత్ భూమిలో 171 చక్కెర మిల్లులు కలవు ఆంధ్రప్రదేశ్‌లో 13 చక్కెర మిల్లులు పనిచేసి గత సంవత్సరం 16 లక్షల టన్నుల చెఱకును పంచదారగా చేసినవి. అందు 1/3 వంతు చెఱకు నైజామ్ చక్కరఫాక్టరీ పంచదారగా మార్చినది.

ఇండియాలోకి మొదటి గొప్ప ఫాక్టరీ నైజామ్ సుగర్‌ఫాక్టరీ ఒక 56-57 సం॥ లో 6 లక్షల 27 వేల టన్నుల చెఱకు అడి జయప్రదముగా చక్కర ఉత్పత్తిచేసినది. గత సంవత్సరం యీ ఫాకరీ సుమారు 5లక్షల టన్నుల చెఱుకునుఅడిసది. యీ సంవత్సరం యిప్పటికి 3లక్షల 40వేల టన్నులు చెఱుకుఅడి పంచదారచేశినది. రోజుకి 3వేల 4వందల టన్నుల చెఱకును అడించి ఘనత వహించిన ఫాక్టరీ నైజామ్ ఘుగర్ ఫాక్టరీ. చెఱకుమీద పంచదార దిగుబడి నూటికి 10-11మధ్య కలదు. గతసంవత్సరం చాల జయప్రదమైన లాభములుపొంది పనివారికి ఆ లాభములతో యిండ్లు కట్టించుచున్నారు. ఫాక్టరీ విస్తరణద్వారా చెఱకు అడు శక్తి పెంచుతున్నారు. రోజుకి 4,000 టన్నులు చెఱకు అడగలుగునట్లు - హైదరాబాద్‌లో చాల గొప్ప స్వంతభవనము ఫాక్టరీ లాభములనుండి యీ ఫాక్టరీవారు నిర్మించకలిగినారు

చెఱకు ఉత్పత్తిదారు టన్నుకు బోనసు తోనహా 52రూపాయలు పొందుచున్నాడు. (టన్నుకు 9రూపాయలు హెచ్చు లాభములను పొందుచున్నాడు.

సంవత్సరం 1కి ఫాక్టరీ పనివారికి 3 1/2 నెలలజీతము (బోనసు) నివవారికి యిచ్చుచున్నారు వైద్య విద్యా సౌకర్యములు పనివారికి ఫాక్టరీవారు కలుగజేశినారు.

ఫాక్టరీకి స్వంత కమతముమీద ఏటా 5 600 యకరము చెఱకు విజయవంతముగా పండించి ఎకరం 1కి 40టన్నుల చెఱకు సుమారు పండించి రోగరాహిత్యమైన చెఱకును ఫాక్టరీకి సరఫరా చేయుచున్నారు. రైతులు ఎకరం 1కి 20 టన్నుల మాత్రమే పండించి 15వేల ఎకరముల చెఱకు పండించుచున్నారు.

చెఱుపంట రైతుకు లాభదాయకమైన పంట యీనాడు ఎకరం 1కి 40టన్నుల చెఱకు పండించిన ఫాక్టరీవారి చెఱకులో 4 టన్నులకు వైగా పంచదార 4 3 టన్నుల చక్కెర వచ్చుచున్నది. అనగా ఎకరం చెఱకు పంట ఎకరం చెఱకుపంట విలువ 4 3 టన్నుల చక్కెర వచ్చుచున్నది. అనగా 4వేల రూపాయిల పైనఅని అర్థము

నీటిసమస్య గొప్పసమస్య వ్యవసాయమునకు ఋతువు నీరు చాల అనుకూలముగా నుండవలెను. ఎన్ని నీటియిబ్బందులు ఉన్నను ఫాక్టరీవారు జయప్రదముగా చెఱుకును పండ